తృప్తికోసం మా కాఫీ త్రాగండి

నిర్మల కాఫీబార్

... మా అంగడి విద్దెపైననే ...

వక్కపొడి రేట్లలో కొద్ది మార్పులు

| | | |
|---|---|---|
| స్పెషల్ వక్కపొడి | వీశ రూ. | 13—00 |
| స్పెషల్ కాఫీపొడి | పౌను | 3—50 |
| ప్లాంటేషన్ కాఫీపొడి | పౌను | 3—25 |
| హోటల్ బ్లెండెడ్ కాఫీపొడి | పౌను | 3—25 |

వ్యాపారస్తులకు మంచి కమిషన్
అన్నిరకములైన ఫాన్సీసామానులు దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు :: నెల్లూరు

స్థాపితము: 1906. హెడాఫీసు: ఉడిపి (సౌత్ యిండియా)

దీ కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

(షెడ్యూల్డు బ్యాంకు)

పై బ్యాంకులో డబ్బుదాచుకొనేందుకు ఏ సమయమైనా మంచిసమయమే.
ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ, బొంబాయి, మైసూరు, పశ్చిమబెంగాలులలో 53 బ్రాంచీలతో మరియు భారత రిజర్వు అంతటా ఏజన్సీలఏర్పాట్లుగల పై బ్యాంకులో అన్నిరకాల బ్యాంకింగు లావాదేవీలు జరుపబడుచున్నవి.

నెల్లూరు బ్రాంచి: 16/31, జొన్నలగడ్డవారి వీధి. ఫోన్. నెం. 203.

THE CANARA BANKING CORPORATION LIMITED.

వొమ్మెన సుబ్రహ్మణ్యం అండ్ సన్,

యినుము, హార్డువేరు & రంగులు వ్యాపారం

సంతపేట—నెల్లూరు

**** స్టాకిస్టు ****
Carbon Dry Colour Works, Bombay: వీరి వార్నీసు రంగులు - యినామల్ రంగులతో సమానమైనవి

స్పెషలిస్టు:- అలీఘర్ స్పెషల్ తాళములు - క్రొత్తరకములైన నికిలు - ఆల్డ్రాప్సు - ప్లాస్టిక్ హేండిల్సు

— మరియు —

మావద్ద ఇండ్లుకట్టుటకు సంబంధించిన అన్నిరకములైన ఇనుము - హార్డువేరు, రంగులు సరసమైన ధరలకు దొరకును

*** రెడ్డి అండ్ కో., వారి ఎచ్చరిక ***

నెల్లూరుజిల్లాలో రెడ్డి అండ్ కో., వారు కాపువీధిలో బ్రాంచిపెట్టి 12 ఏండ్లుగా వారి అమోఘమైన మందులు విక్రయించి, కస్తూరు-బొల్లి సర్వవిధమైన తామర చెరిది పొడలచే బాధపడువారికి నయముచేసి ప్రఖ్యాతి గాంచియున్నారు.

కాని అప్పుడప్పుడు కొందరు మోసగాండ్రు, మా పేర నకిలు మందులు అమ్మచు మాపై దుర్ప్రచారము చేయుచున్నట్లు తెలియుచున్నది.

మా పెద్ద బోర్డులు టవునులో లేనంత మాత్రమున, మా బ్రాంచి యిచ్చట లేదనిగాని, మా ఔషధములు అమ్మబడుట లేదనిగాని చెప్పినను నమ్మవలదు.

కాన మా పోషకులు వీటిని నమ్మక, యథారీతి మా కాపువీధి బ్రాంచినుండిగాని - గోపాలపురం హెడ్ఆఫీసునుండిగాని మందులు తెప్పించుకొని సేవించి ఆరోగ్యవంతులు కావలెనని కోరుచున్నాము.

హెడ్ఆఫీసు అన్ని బ్రాంచీలతో సక్రమముగా సాగుతున్నది.

— బ్రాంచి మేనేజరు —

రెడ్డి అండ్ కో.,—కాపువీధి - నెల్లూరు

జమీన్ రైతు

శ్రీ శార్వరి, చైత్ర బహుళ ద్వాదశి
8—4—1960 - శుక్రవారం

## రాజకోట సమావేశం

ఈ వారంలో రాజకోటలో జరిగిన రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుల సమావేశం అందరి దృష్టిని ఆకర్షించింది.

ఈ సమావేశంలో కాంగ్రెస్ వ్యవస్థీకరణం, రాబోవు జనరల్ ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం మున్నగు విషయాలు చర్చించబడినవి.

తుది ఘడియలో తొందరపాటులో అభ్యర్థుల నిర్ణయం మంచిదికాదనీ, అభ్యర్థుల నిర్ణయంసరిగావుండవలెనంటేఆప్రయత్నం యిప్పటినుండి జరుగవలసి వుంటుందని రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు చేసినసూచన సముచితంగా వున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి గారుగూడా కాంగ్రెసు బలపడుటకు కొన్ని సూచనలు చేశారు. స్వతంత్రపార్టీ దుష్ప్రచారాలను ఎదుర్కొనడమేగాకుండా, కాంగ్రెస్ విధానాలను ప్రజలలో విరివిగా ప్రచారంజేయాలని వారు కాంగ్రెస్ వాదులకు సలహా యిచ్చారు.

మొత్తానికి స్వతంత్రపార్టీ అవతరణ, దేశంలోనేగాక, కాంగ్రెస్ పార్టీలో చెప్పుకోదగినంత సంచలనాన్నే కల్గించింది. కాంగ్రెస్‌లో కల్గిన యీ జాగృతి, కేవలం స్వతంత్రపార్టీని ఎదుర్కొనడంలోనే గాకుండ, సంస్థను క్షాళనంచేయుటకు, దానిని ప్రజాసేవా సంస్థగా రూపొందించుటకు వుపయోగపడితే సంతోషించదగి వుంటుంది. అట్లాకానప్పుడు దానిని ఎదుర్కొన్న ఫలితం, కాంగ్రెస్‌కు చెందకుండా పోవచ్చు.

సంస్థగా కాంగ్రెసు యీనాడు బలంగాలేదు. సభ్యత్వంలేకుండా మండల కాంగ్రెసు మొదలు రాష్ట్రకాంగ్రెసువరకు సంఘాలు నిర్మాణమైనవి. సంస్థపట్ల అభిమానంతో, దాని విధానాలపట్ల విశ్వాసంతోవున్న కాంగ్రెసువాదుల సంఖ్యగూడా చాలతక్కువ. ప్రజాసమస్యల విషయంలో పనిజేయడం సంస్థవిధానానికి విరుద్ధమేమోననే అభిప్రాయం కాంగ్రెసువాదులలో వున్నది. కాంగ్రెసు సోషలిస్టుఆదర్శాలుగాని, ప్రభుత్వ విధానాలనుగాని ప్రజలకు వివరించే కాంగ్రెసువాది లేడు. ప్రణాళిక ప్రచారంజేస్తున్న సమాజ వికాససిబ్బందే, కాంగ్రెస్‌యొక్క, కాంగ్రెసు ప్రభుత్వవిధానముయొక్క ప్రచారానికిదిక్కు. మంత్రులొచ్చినప్పుడు చేరే ప్రజాసమూహం, అధికారంగలవారిచుట్టూ మూగే జనాన్ని జూచి, అది కాంగ్రెసుసంస్థ బలంగా పొరపాటు పడడం జరుగుతున్నది. కాని అది బలంగాదని కేవలం వాపని గమనించగలిగినప్పుడే కాంగ్రెస్‌బాగుపడే అవకాశం యీనాడుగాకపోయినా, రేపైనా వుంటుంది.

అందువల్ల కాంగ్రెసు పునరుజ్జీవనానికి, మండల కాంగ్రెసు మొదలు సంస్థను పటుతరంగా నిర్మించవలసిన అవసరం ఎంతైనా వున్నది. సంస్థ కార్యకలాపాలు ఒకరిద్దరు వ్యక్తుల స్వవిషయంగా వుండగూడదు. ప్రభుత్వ స్థాయిలో అమలు జరుపుతున్న- వికేంద్రీకరణ సూత్రాన్ని, కాంగ్రెస్‌సంస్థ స్థాయిలోగూడా ప్రవేశపెట్టడం అవసరం. ఇదిగాక అధికారం కారణంగా కొందరు కాంగ్రెసువాదులలో ప్రబలిపోయిన అవినీతి నిర్మూలనకుగూడా చిత్తశుద్ధితో, కఠినంగా చర్యజరుగవలసివున్నది. అభ్యర్థులనిర్ణయంకంటే, కాంగ్రెసుపునర్నిర్మాణ కృషికి, ప్రజాసేవ కృషికి ప్రాధాన్యమిస్తే, తుదిక్షణంలోనైనా, అభ్యర్థి ఎవరైనా విజయంపొందే అవకాశముంటుంది. అలాకానప్పుడు అభ్యర్థులను ఎంతముందుగా నిర్ణయించినా ప్రయోజనముండదు.

—

## మద్రాసు భూ గరిష్ఠ పరిమితి 30 ఎకరాలు

(మొదటిపేజీ తరువాయి)

వాటిపై కోర్టులలోగూడా ప్రశ్నించుటకు వీలు లేదు. అట్లనే చెరకు పంటకు సంబంధించి గూడా ఒక బోర్డు వుంటుంది.

ధర్మసంస్థలకు సంబంధించి 200 ఎకరాలు గరిష్ఠ పరిమితిగా నిర్ణయింపబడింది. అంతకు మించివున్న భూమి తీసుకోబడుతుంది. విద్యాసంస్థలకు సంబంధించి, ట్రస్టు ఏర్పరచినవారికిగాని, వారి సంతతికిగాని ఆ భూమితోగాని, దాని ఆదాయంతోగాని సంబంధం లేకుంటే తప్ప, యీ సూత్రం వర్తించదు.

భూమికి సంబంధించివున్న అసమానత్వాన్ని తగ్గించుటకు, ప్రణాళికా సంఘ సూచనపై, ఈ శాసనం చేస్తున్నట్లు బిల్లులో ప్రకటించబడింది. బిల్లులో 16 చాప్టర్లు వున్నవి. ఒక్కొక అంశానికి సంబంధించి వివరాలుగూడా యివ్వబడినవి.

—

### కావలి డి॥ ము॥ కోర్టుతో

S. C. 161 of 1952. E. P. 3 of 1960.

కంగలేని శేషమ్మ ... —వాది.
శేపూరు వెంకటరంగయ్య —ప్రతివాది.

యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 18—4—60 తేదిన బహిరంగమైన వేలము వేయబడును.

—: షెడ్యూలు :—

కావలి సబ్ రిజిష్ట్రరులో చేరిన కావలి తాలూకా, ముసునూరు గ్రామములో ప్రతివాది తా॥: (1) నెం 353 ను పట్టా దాఖలా లోని మాగాణి సర్వే నెం. 21—2 A కు, యె 1—69 ట్లులో యె 0—80 ట్లుకు హద్దులు:- [తూ] ఆపలుమినహాభూమి [ద] శేపూరు రామకిష్ణయ్యగారిభూమి [ప] యీ నెంబరులోని శేపూరు వెంకటసుబ్బయ్యగారి భూమి [ఉ] యీ నెంబరులోని శేపూరు వెంకటకిష్ణయ్య భూమి. యీ హద్దులలోని యె 0—80 ట్లు. సర్కారుపాట రూ. 500/- లు. (3) నెం 90 ను పట్టాదాఖలా కోరుమెట్ట తోట సర్వే నెం. 215—A కు, యె 0—21 ట్లులో పడమట్టిన దక్షిణం వగం యె 0—10½ సెంట్లు. సర్కారుపాట రూ. 20/- లు.

—ఎన్. వి. సుబ్బయ్య—వాదిఅడ్వకేటు.

పక్షవాతము - తిమ్మెర్లు - మధుమేహములను

గ్యారంటీగ నిమ్మళి చేయబడును.
మాతో సంప్రదించండి.

వైద్య విశారద — కవిరాజ్:
కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాత స్పెషలిస్టు
కాకర్లవారివీధి — నెల్లూరు

# అంకెలకు, ఆచరణకు పొత్తులేని పాత పద్ధతికి స్వస్తి జరగాలె!

## స్థానిక పరిస్థితుల కనుగుణంగా కార్యక్రమాన్ని మార్చుకోవచ్చునని, నిర్బంధంలేదని ప్రణాళికామంత్రి

—o—

## తోటపల్లిగూడూరు సమితి కార్యాలయ భవన ప్రవేశోత్సవం

26 వేల రూపాయలతో అందంగా, సౌకర్యంగా నిర్మించబడిన తోటపల్లి గూడూరు పంచాయతీ సమితి కార్యాలయ భవనానికి, ప్రణాళికా శాఖామాత్యులు పిడతల రంగారెడ్డిగారు 5 తేది ఉదయం 10 గంటలకు, ప్రవేశోత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి సహకార శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో ప్రత్యేకంగా నిర్మించబడి రమ్యంగా అలంకరించబడిన పెద్ద చలువ పందిరిలో సభ జరిగింది. గ్రామస్తులేగాదు, బ్లాకులోని వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతాంగంతో సభాస్థలి క్రిక్కిరిసిపోయింది. కాంగ్రెస్ మహాసభ జెండాలతో, అరటి బోదెలు, వెల్వెట్ మెత్తలు, కట్టుగుడ్డలు పరచిన కరువులతో వేదిక నేత్రపర్వంగా అమర్చబడింది. ప్రయాణ బడలికతో అలసి సొలసి వచ్చిన మంత్రులు నిల్చొని మాట్లాడే ప్రయాస లేకుండా, సుఖాసీనులై ప్రసంగించే సౌకర్యం కల్గించారు సమితి నిర్వాహకులు. మంచికాయనీరిచ్చి సదస్యుల ఉష్ణతాపాన్ని తీర్చారు. ఇంతచక్కని, విశేష సహితమైన ఏర్పాట్లుచేయడమేగాకుండ, అన్ని గ్రామాల ప్రాతినిధ్యం యీ వుత్సవంలో వుండుటకు కృషిచేసిన సమితి అధికార, అనధికార వర్గాన్ని ప్రశంసించకుండా వుండలేము. సమితి కార్యకలాపాలపట్ల యీ బ్లాకు గ్రామస్తులు ప్రదర్శించే సహాయోత్సాహానికి నిదర్శనంగా వుండినది యీ సమావేశం.

10—3—56 తేది బ్లాకు ప్రారంభంనాటి నుండి 1—11—59 తేది సమితి అవతరణనాటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి, సమితి అధ్యక్షులు శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డిగారు, మంత్రులిరువురికి వినతిపత్రం సమర్పించారు. బ్లాకు గ్రామాలకు త్వరగా విద్యుచ్ఛక్తిని ప్రసాదించవలసిందని; సేద్యపు కనిమాట్లు-ముఖ్యంగా కర్రలు, బండి కట్టాలు-సమితిద్వారా, సహకార సంస్థల ద్వారా పంపకం చేయించవలసిందని; హీనాతి హీనస్థితిలోవున్న రోడ్లను యీసన

—కొరవ 11 వ పేజీలో



## ఆత్మకూరు సమితి ప్రారంభోత్సవం

కొత్తగా ఏర్పాటుచబడ్డ ఆత్మకూరు పంచాయతీ సమితి ప్రారంభోత్సవం 5 తేది మధ్యాహ్నం 2—30 గంటలకు ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగారిచే జరుపబడింది. బ్లాకు కార్యాలయావరణంలో జరిగిన యీ సభకు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఎందరో ప్రతి హెచ్చుగా వున్నా చాలమంది ప్రజలు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మకూరులో శ్రీ జి. సి. కొండయ్యగారి అనుచరవర్గం పాల్గొన్న ప్రథమ కాంగ్రెస్ కార్యక్రమం యిది.

కానసభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు మంత్రులకు స్వాగతమిస్తూ, సదస్యులకు వారికి పరిచయం చేశారు.

అధ్యక్షతవహించిన శ్రీ సుబ్బారెడ్డిగారు వుపన్యసిస్తూ విశ్యంగాకలసి కృషిచేసి సమితి కిచ్చిన సర్వాధికారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, శ్రీ జి. సి. కొండయ్య ప్రభృతుల కాంగ్రెస్ ప్రవేశం యీ వైక్యతకు నాందికావాలని ఆకాంక్షించారు.

పిమ్మట మంత్రి శ్రీ రంగారెడ్డిగారు సమితికి ప్రారంభోత్సవం జరిపి, పంచాయతీ పాలన, సమితి అధికారాలు, వాటిని దుర్వినియోగం చేయకుండవలసిన ఆవశ్యకం మున్నగు విషయాలనుగూర్చి సవివరంగా గంటసేపు చక్కని వుపన్యాసం చేశారు.

తర్వాత జి. సి. కొండయ్యగారు మాట్లాడుతూ అధికారం పార్టీకిగాని, వ్యక్తికిగాని ప్రజాసేవకు సాధనమేగాని, అది జీవిత పరమావధి కాకూడదని, ప్రజలనుండి సంక్రమించిన అధికారం ప్రజాసమ్మతితో ప్రజాభ్యుదయానికి వినియోగకపడాలని వాక్రుచ్చారు.

సాయంకాలం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నెలమోరు రామరామానాయుడుగారి అధ్యక్షతన సాంస్కృతికోత్సవాలు జరిగాయి. ఆటలపోటీలలో, వినోదకార్యక్రమాలలో విజయులైనవారికి నాయుడుగారు బహుమతులు పంచిపెట్టారు. బి. డి. ఓ. శ్రీ శ్రీనివాసరావుగారి వుపన్యాసానంతరం, శ్రీ సంజీవరెడ్డిగారి కృతజ్ఞతాభి వందనములతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

—— —టి. వి.

# శ్రీ జి. సి. కొండయ్య వర్గం కాంగ్రెస్ ప్రవేశం

—o—

## జిల్లా రాజకీయ చరిత్రలో నూతనాధ్యాయమని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఆశీర్వాదం

ప్రజాసోషలిస్టు నాయకులు శ్రీ జి. సి. కొండయ్య, వారి అనుచరవర్గం యీ నెల 4 తేది కాంగ్రెసులో ప్రవేశించారు. కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు ఏ.సి. సుబ్బారెడ్డి, ఆనం సంజీవరెడ్డి, వేమూరు లక్ష్మయ్య, గారలు శ్రీ కొండయ్యగారిని కాంగ్రెసులోకి ఆహ్వానిస్తూ, అభినందించి, ఆశీర్వదించారు.

శ్రీ జి. సి. కొండయ్యగారి కాంగ్రెసు ప్రవేశసందర్భంలో, 4 తేది సాయంత్రం



శ్రీ జి. సి. కొండయ్య

కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు భవనంలో ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం, శ్రీ తూమాటి నారాయణరెడ్డిగారి అధ్యక్షతన, జరిగింది. సహకారమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు పాల్గొన్నారు. మంత్రిగారికి శ్రీ జి. సి. కొండయ్యగారు స్వాగతం చెప్తూ, పూలమాలాలంకృతులం చేశారు.

మొదట శ్రీ కొండయ్యగారు, తాము కాంగ్రెసులో ప్రవేశించ ప్రోత్సహించిన పరిస్థితులను వివరించారు. కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలకు సంబంధం లేకుండా ఆంధ్రలో గత 40 ఏండ్లుగా జరిగిన సోషలిస్టు ఉద్యమ

—కొరవ 12 వ పేజీలో


నెల్లూరు మూలపేటలో వేంచేసియుండు

## శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవము

* * * * * *

6—4—60 తేది బుధవారము మొదలు

16—4—60 తేది శనివారము వరకు జరుగును

**** గొప్ప నాదస్వర కచ్చేరి ****

మధురజిల్లా అభిరామపురస్థులు నాదస్వర ఇశైమన్నన్ జ్ఞానకళాజ్యోతి

శ్రీ ఎ. గణేశన్

తవుల్‌విద్వాన్, కళానిధి, జ్ఞానజ్యోతి, రంగభూషణ

శ్రీ వి. దక్షిణామూర్తి (తకంచత్రనర్తి - సిలోన్)

తవుల్ విద్వాన్, బాలనందీశ్వర్

శ్రీ యమ్. టి. యం. షణ్ముఖవడివేల్

ఇడామంగలం మీనాక్షిసుందరం కుమారుడు (ఆల్ ఇండియా చక్రవర్తి)

పై వారి నాదస్వర వాయిద్యం 11—4—60 తేది సోమవారం నుండి 13—4—60 తేది బుధవారము వరకు ప్రతిదినము సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9—30 గంటల వరకు కచ్చేరియున్నూ తదుపరి శ్రీ స్వామివారి ఉత్సవములో పాల్గొనదరు.

—శ్రీ వేణుగోపాలస్వామివారి ధర్మకర్తలు,


## స్వర్ణముఖి సేతువు ప్రారంభోత్సవం

2,20,000 రూపాయల వ్యయంతో నాయుడుపేట వద్ద సువర్ణముఖి నదిపై క్రొత్తగా నిర్మించబడిన "కాజ్ వే" (సేతువు) ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రం[illegible] 4 తేది సాయంకాలం ప్రారం[illegible] రారు. నాయుడు పేటప్రజల[illegible] సాతికేళ్ల ఆందోళన ఫలితము [illegible]

మంత్రి రంగారెడ్డిగా[illegible] నుండి ఎక్స్‌ప్రెస్‌లో [illegible]

## మంత్రి శ్రీ ఏ. సి. కి విందులు

### అలైడ్ డిన్నరు

చరుచు వర్తక ప్రసంగముల
స్వాగతమూరించిలబేయు పెద్దలకు
జగము మెచ్చు యెంతయు ప్ర
శాంతి వసంత శీతల శోభయం
దతులిత మాధురీ లీల
మైన వసంతగు విందొసంగి మ
మ్మతి ముద మొందజేసిన 'యా
లైడు'ను మెచ్చితి కష్టమిచ్చితిన్.
—మన్నెమాల సుందరరామరెడ్డి

శ్రీయుతులు కాకాణి చంద్రశేఖర రెడ్డి, బట్టేపాటి వెంకటకృష్ణా రెడ్డి, ఈదూరు బల రామ రెడ్డి, ఆదాల రామ రెడ్డిగారల ఒద్దికకు, వ్యాపారదక్షతకు, నిగర్వతకు చిహ్నమైన 'అలైడ్' కంపెనీ 4 తేదీ రాత్రి గూడూరులో మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి గౌరవార్థం 'బఫే' డిన్నరు చేసింది. మైకా వ్యాపారులందరూ పాల్గొని విందు సేవించి, మంత్రితో కొంతసేపు ముచ్చటలాడుతూ, హాయిగా కాలంగడిపారు.

విందుకు పోలేకపోయిన మా శివారెడ్డి యిలా పంపాయిష్ చెప్పుకొంటున్నాడు—

బట్టేపాటివచ్చి బలవంతపెట్టాడు
ఏమిచేసెదండి హెల్తుపరిల,
తేలుకోలయింక, పోలేకపోయ్యాను,
బెట్టెత్తాన్సలోయె నష్టపడితి.

### మేనకూరు గోపాలయ్య

బుచ్చి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు 5 తేది రాత్రి నెల్లూరులో బ్యాంకి మిద్దెమీద మంత్రిగారికి పెద్ద విందుచేశారు. జిల్లాలో ఎన్నదగిన అధికార అనధికార పెద్దలంతా పాల్గొన్నారు. గెస్టులతోకూడ కూర్చొనకుండ ప్రతి ఒక్కరిపట్ల శ్రద్ధవహించిన హోస్టువర్గం—అంటే మేనకూరు యువ సోదరద్వయం, వారి మామ శ్రీ వెంకటకృష్ణారెడ్డి, మోపూరు రామయ్య ప్రభృతులు — మర్యాద నన్ను ప్రత్యేకంగా ఆకర్షించింది.

శ్రీ సుబ్బారెడ్డిగారి విందులలో శాకాహారులకు చాల అన్యాయం జరుగుతుంటుంది. కాని యీ విందు నాన్ వెజిటేరియన్లకేగాక; వెజిటేరియన్లకుగూడా చక్కెర పొంగలి, చిత్రాన్నపు ప్రత్యేక భోజ్యాలతో పద్రి సోషకంగా వుండినదంటే, నన్ను తిండిపోతు క్రింద లెక్కగట్టకండి! గోపాలయ్య యువ వర్గాలకు మిత్రుడనిపించుకున్నాడు!

విందు అనంతరం ఉపన్యాసాలు లేకుండా మంత్రిని పూలమాలతో సత్కరించారు.

### బ్యాంకి టీ పార్టీ

కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు పాలకవర్గం, రెండుదశాబ్దాలు తమ సహచరుడుగా వుండి మంత్రియైన శ్రీ సుబ్బారెడ్డిగారిని 5 తేది సాయంకాలం ఘనంగా సన్మానించింది. ఉపాహారవిందుగూడా జరిగింది.

అధ్యక్షులు శ్రీ దశరథరామరెడ్డిగారు బ్యాంకు అభివృద్ధిలో సుబ్బారెడ్డిగారిసేవను కొనియాడారు. శ్రీ వంగల్లు కోదండరామ రెడ్డి బ్యాంకును మొదటి తరగతి చేయుటకు సహాయపడమని కోరారు. శ్రీమాన్ శ్రీయుక్తులైన శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి 'గురువర్యా' అని సంబోధిస్తూ, ప్రశంసించారు మంచి కూరవలు చేసినట్లైతే అనుగ్రహించవలసిందిగా అభ్యర్థించారు.

మంత్రిగారు కృతజ్ఞత చెల్లిస్తూ, బ్యాంకు నేటి వున్న స్థితికి శ్రీ దశరథరామరెడ్డిగారి నిస్వార్థ సేవ, పాలనాదక్షతలే కారణమన్నారు.

### మెట్టు శంకరరెడ్డి

ముత్తుకూరుతాలూకాలో 4.వ మైలు కాపురస్థుడు శ్రీ మెట్టు శంకరరెడ్డిగారు సుబ్బారెడ్డిగారికి 6 తేది వుదయం అల్పాహారవిందు చేసి, పూలాలంకృతుల్నిచేసి, తన అభిమానాన్ని చాటుకొన్నారు. —మా.వి.

## నెల్లూరు ముచ్చట్లు

(6.వ పేజీతరువాయి)

విదేశీ అతిథుల విజ్ఞానదాయకమైన ఉపన్యాసాన్ని వినే అవకాశం కల్గించినందుకు శ్రీ పురుషోత్తమరావుగారికి మా ధన్యవాదములు.

ఈ ఇండో జర్మను మిత్రమండలి 5 తేది సాయంకాలం, వాల్మీకి జన్మదినోత్సవాన్ని పురమందిరంలో జరిపింది. పశ్చిమజర్మని సాంస్కృతికశాఖకు చెందిన శ్రీ హెచ్. క్లీవర్ అధ్యక్షతవహించి, వాల్మీకి రామాయణం తనను అత్యంతంగా ఆకర్షించిందన్నారు. న్యాయవాది శ్రీ మద్దాలి మల్లికార్జునరావు, అధివక్త శ్రీ ఎమ్. ఎస్. కృష్ణమూర్తిగారలుగూడా ఉపన్యసించారు.

### 'రక్తదాతకు' హైకోర్టు న్యాయవాదుల సన్మానం

రక్తదాత శ్రీ యస్. వి. నరసింహారావుగారు హైదరాబాదు అయిదున్నరేళ్ళు, హైకోర్టు న్యాయవాదుల సంఘం మున్నగుచోట్ల రక్తదానాన్నిగూర్చి ఉపన్యసించారు. హైకోర్టు న్యాయవాద సంఘంవారు నరసింహారావుగారిని శాలువతో సన్మానించారు.

### లక్ష్మణగుప్తకు 'టీ' పార్టీ

వైస్‌ఛేర్మన్‌గా ఎన్నుకోబడిన శ్రీ పేదూరు లక్ష్మణగుప్తగారికి 'నవయుగం' అధిపతి శ్రీ దశరథరామయ్య తాను చక్కని టీపార్టీ యిచ్చి — శ్రీయుతులు గండికోట వెంకటేశ్వర్లు, గండవరపు హనుమారెడ్డి, అడ్వొకేటు సుందరాచారి గారలచేత అభినందనోపన్యాసా లిప్పించారు. ఇంతవరకు మునిసిపాలిటీ ఏకవ్యక్తి వ్యవహారంగా వుండినదన్న వెంకటేశ్వర్లు విమర్శను లక్ష్మణగుప్త ఖండించి, తమకు సుబ్బారెడ్డిగారి పట్ల పరిపూర్ణ విశ్వాసముందన్నట్లే, అన్ని కార్యక్రమాల వారికప్పగించామని సరైన సమాధానమిచ్చారు.

### రామసుబ్బయ్య అకాల మరణం

రివిన్యూశాఖ యు.డి. గుమాస్తాగా వెంకటగిరి తాలూకా ఆఫీసులో పనిచేస్తుండిన సజ్జనుడు, సౌమ్యుడు, స్నేహపాత్రుడు, అభివృద్ధికి వస్తుండిన 33 ఏండ్ల యువకుడు రాయపం రామసుబ్బయ్య, కొంతకాలంగా జబ్బుగావుండి, గత 21 తేది రాత్రి, మద్రాసు స్టాన్లీ హాస్పిటల్లో అకాలమరణం పాలయ్యాడు. నిరాధారులైన భార్య, తనికెందురైన నల్గురు బిడ్డలు విలపిస్తున్నారు.

రామసుబ్బయ్య హాస్పిటల్లో వుండగనే అతని తల్లి మరణించింది. ఆమె మరణవార్త చూచే అవకాశంగూడా అతనికి లేకుండా పోయింది. ఇద్దరి కర్మకలాపములు ఒకేసారి జరుగబోతున్నవి. విధి విపరీతచేష్టలు ఎంత దారుణంగా, దయాహీనంగా వుంటవో చూడండి!

రామసుబ్బయ్య కుటుంబానికి మా సానుభూతి.

A Successful Demonstration was conducted near Nellore to demonstrate that "EVEREST" Asbestos Cement Building Pipes are very ideal and advantageous for Irrigation purposes for conveying water to the fields so that loss of water which occurs, due to Seepage, Evaporation, wastage thro' holes, etc. could be effectively prevented.

Mr. P. Mallikarjuna Rao, Secretary, Zilla Parishad, Nellore presided over the function, while Mr. R. Venkappa, Dist. Representative, M/s. Asbestos Cement (P) Ltd., explained the objectives to the gathering.

**M/s Paruchuru Subramanyam Co., Nellore.**

**Stock and Sell "EVEREST" A. C. Building Pipes.**



పొలములకు మామూలుగ మట్టికాలువల ద్వారా నీరు ప్రవహించుటవలన కలుగు నష్టములు:- మట్టిలో నీరు యినికిపోవుట, బొరియలద్వారా నీరు నష్టమువెందుట, కాలువలను త్రవ్వుటలో పొలము పైకి ఆక్రమణ - వీటిని అరికట్టుటకు వ్యవసాయమునందు నీటిని "ఎవరస్టు" ఆస్బెస్టాసు సిమెంటు గొట్టములద్వారా పారించుకొనుట లాభదాయకమని నెల్లూరు సమీపముననుండు గుళ్ళపాళెమునందు ఒక నిదర్శనము ద్వారా తెలియపఱచడ మయినది.

నెల్లూరు జిల్లాపరిషత్తు సెక్రటరీగారగు శ్రీయుతులు పి. మల్లికార్జునరావుగారి అధ్యక్షతక్రింద జరుపబడిన దృశ్యము పైనచూడనగును.

* * * * * * * *

దొరకుచోటు:- పరుచూరు సుబ్రమణ్యం కంపెనీ,
ట్రంకురోడ్డు—నెల్లూరు

# కొండయ్య కాంగ్రెస్ ప్రవేశం

(1 వ పేజీ తరువాయి)

కృషి విఫలమైందనీ; జాతీయవాదులైన కాంగ్రెస్ దెబ్బతిని, కమ్యూనిస్టుపార్టీ ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా రాజ్యాధికారానికి వస్తే ప్రజాస్వామ్యమే నశించి, దేశం అధోగతి పాలౌతుందనీ; అందువల్ల వాస్తవిక పరిస్థితులను గ్రహించినవారమై, కమ్యూనిస్టు పార్టీని ఎదుర్కొనడానికీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికీ, ప్రజాస్వామ్య పద్ధతుల్లో సోషలిజాన్ని సాధించుకోవడానికీ, కాంగ్రెసు ఒక్కటే ముఖ్యసాధనం అనే అభిప్రాయంతో తాము కాంగ్రెసులో ప్రవేశిస్తున్నామనీ; తమకు గ్రూపు రాజకీయాలు లేవనీ, తాము పి. సి. సి. రాజా గ్రూపుకు గాని మరో గ్రూపుకు గాని చేరదలచలేదనీ, ప్రజాసేవయే తమ ధ్యేయమని శ్రీ కొండయ్యగారు స్పష్టంచేశారు. 100 మంది పార్టీ వర్కర్లు, 37 మంది పంచాయతీ సభ్యులు, వెయ్యిమంది ప్రాథమిక సభ్యులు కాంగ్రెస్‌లో ప్రవేశిస్తున్నట్లుగా కొండయ్యగారు ప్రకటించారు.

శ్రీ రేబాల లక్ష్మయ్యగారు మాట్లాడుతూ, కొండయ్య కాంగ్రెసులో ప్రవేశించడాన్ని 'రెడ్ లెటర్ డే'గా పోల్చారు. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మంచి ప్రజాస్వామ్యవాదిఅనిచెప్తూ, వారి హయాంలో ఆంధ్రలో గాని, నెల్లూరు జిల్లాలో గాని కాంగ్రెసు తప్ప మరొకపార్టీ లేదనిపించగలరనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు, శ్రీ జి. సి. కొండయ్యగారిని వారి అనుచరులను కాంగ్రెసులోకి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ, 1955 లో శ్రీ కొండయ్యగారిని కాంగ్రెసులోకి ఆహ్వానించినప్పుడు వారు చేరకుండా, యీనాడు అధికారంకోసం కాకుండా ప్రజాసేవ చేయుటకే శ్రీ కొండయ్యగారు కాంగ్రెసులో ప్రవేశించడం గొప్ప విషయమన్నారు. శ్రీ కొండయ్యగారు కాంగ్రెసులో ప్రవేశించుతున్నందుకు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు హర్షామోదాలను వెల్లడించారు. కాంగ్రెసు ప్రత్యేకించి ఏ ఒక వ్యక్తి స్వంత ఆస్తి కాదనీ, అది ప్రజలందరి ఉమ్మడిసొత్తు అనీ, ప్రజాసేవకులందరికీ అందులో ఆహ్వానమున్నదనీ శ్రీ సంజీవరెడ్డిగారు చెప్తూ, కాంగ్రెసులో ఏవైనా లోపాలుంటే వాటిని చక్కబరచడం యువకుల కర్తవ్యమన్నారు.

తర్వాత, శ్రీ జి. సి. కొండయ్యగారు, వారి మిత్రులు యీనాడు కాంగ్రెసులో ప్రవేశించడం, నెల్లూరుజిల్లా రాజకీయ చరిత్రలో ఒకనూతన అధ్యాయమని పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారుచెప్తూ, వారిని ఆశీర్వదించారు. తాను పెద్ద నాయకుడ్ని కాదనీ, వారితోపాటు సామాన్య సేవకుడ్ని అని శ్రీ సుబ్బారెడ్డిచెప్తూ, అందరూ చేతులుకలిపి కాంగ్రెసుద్వారా దేశాన్ని ముందుకు గొంపోవుటకు, కలసి పనిచేయుటకు రమ్మనికోరారు. తనకు సోషలిస్టుభావాలు కలవనీ, కాంగ్రెసునుండి సోషలిస్టులు విడిపోయిన ఏ. ఐ. సి. సి. సమావేశ సందర్భంలో, తానూ శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారు కలసి ప్రత్యేకంగా సోషలిస్టులు జరిపిన సభలో పాల్గొని, కాంగ్రెసునుండి విడిపోవద్దని సోషలిస్టులను కోరినవారిలో తానొక్కడినని శ్రీ సుబ్బారెడ్డిగారు చెప్పారు. తమ మంత్రివర్గంలో మొదటనుంచీ క్రిందినుండీ పనిచేసిన వర్కర్లు చాలమంది మంత్రులుగా వున్నారనీ; పార్టీవర్కర్లకు సముచిత గౌరవమిచ్చి, వారిని ఆధారంగా పెట్టుకొని పనిచేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెసు ఎప్పుడూ చెడలేదనీ, దానిలోని వ్యక్తులు కొందరు చెడిపోతున్నారనీ, అధికారంలోవున్న కొందరు చెడిపోవడం సహజమేనన్నారు. న్యాయంగా పాలించడమే తమ మంత్రివర్గ ఆశయమన్నారు. ఇది సంధియుగమనీ, తామంతా జాగ్రత్తగా పనిచేయకపోతే దేశం అరాజకం పాలౌతుందని చెప్పారు. ధనిక పేద తారతమ్యాలు తగ్గించడానికి దేశంలో గొప్ప కృషి జరుగుతున్నదనీ, మరికొన్ని యిరవై సంవత్సరాలలో యీ కృషి సఫలంకావచ్చుననే ఆశాభావాన్ని వెల్లడించారు. ప్రజల శ్రేయస్సు దృష్టిలోపెట్టుకొని పని చేయవలసినదిగా, క్రొత్తగా చేరిన మిత్రులకు శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తిచేశారు.

—మా. వి.

# స్వర్ణముఖి సేతువు

(1.వ పేజీ తరువాత)

రాగా శ్రీ సిద్దయ్యనాయుడు, సమితి అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి ప్రభుత్వ అధికారులు, హైవేసు డివిజనల్ యింజనీరు శ్రీ పి. బసవపున్నయ్య మున్నగు అధికారులు స్టేషనులో స్వాగతమిచ్చారు. మధ్యాహ్నం మంత్రి గౌరవార్థం సమితి అధ్యక్షుడు విందుచేశారు. కొంతసేపు విశ్రాంతితీసుకుని మంత్రి వాకాడుపోయారు.

ప్రారంభోత్సవానంతరం శాసన సభ్యులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. హైవేస్ డివిజనల్ యింజనీరు శ్రీ పి. బసవపున్నయ్యగారు నివేదిక చదువుతూ కేంద్ర రోడ్డు రిజర్వుఫండుక్రింద 2 లక్షల 20 వేల ఖర్చుతో యీ కాజ్ వే నిర్మింపబడిందని, దీనిపొడవు 2,230 అడుగులని, దీనివల్ల 10, 12 గ్రామాలకు సౌకర్యం కల్గుతుందని, దుగరాజపట్నంకు మార్గమేర్పడి వ్యాపారాభివృద్ధికి అవకాశం కలుగుతుందని, ఈ రోడ్డంతా 1962లో తారు వేయబడుతుందని వివరించారు.

ఈ కాజ్ వే నిర్మాణం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. రామలింగారెడ్డిగారు నిర్వహించారు. ఈ నిర్మాణంలో వచ్చే లాభంలో సగం పంచాయతీ బోర్డుకు, సగం జిల్లా బోర్డుకు యిచ్చే షరతుతో యీ భారం నెత్తినవేసుకొని, ప్రతిఫలాపేక్ష రహితంగా యీ సౌకర్యం కల్గించారు. రంగారెడ్డిగారు వీరి కృషిని ప్రశంసిస్తూ, పంచాయతీలు జిల్లా పరిషత్తులు వివిధ పనులను కంట్రాక్టర్లకిచ్చేబదులు, రామలింగారెడ్డిగారి మార్గాన్ని అనుసరించదగి వుంటుందని చెప్పారు. ఈ విషయంలో వాకాడు పంచాయతీ ఆదర్శప్రాయమైనదన్నారు.

ఈ సందర్భంలో పంచాయతీ గ్రంథాలయాన్ని శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు ప్రారంభించారు. మంత్రి శ్రీ రంగారెడ్డి తదితర పెద్దలు, శ్రీ యస్. బాలకృష్ణారెడ్డిగారి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న హాస్టలునుకూడా సందర్శించారు. హాస్టలును గూర్చి మంత్రిగారిలా అభిప్రాయం వెలిబుచ్చారు.

"...ఈ వసతిగృహంలో మొత్తం బాలబాలికలు 750 మంది ఉన్నారని తెలుసుకొన్నప్పుడు నాకు ఆనందము, ఆశ్చర్యము కల్గినవి. ఇంతటి సంఖ్యగల విద్యార్థి వసతిగృహము నేను నేటివరకు చూడలేదు. బహుశా యిది ఆంధ్రప్రదేశ్‌లోకే పెద్దదని నా భావన. ఇంతటి సంఖ్యతోపాటు, ఆదర్శప్రాయంగా నడుపబడుచున్నందున నాకు అమిత సంతోషాన్ని కలుగజేసినది. ఈ నిర్వాహకులను అభినందించుచూ, ఈ సంస్థ పురోభివృద్ధి చెందగలదని ఆశించుచున్నాను".

మంత్రిగారికి ఎస్. బాలకృష్ణారెడ్డిగారు తేనీటి విందు, రాత్రి రామలింగారెడ్డిగారు విందు చేశారు.

—ఓ. వి.







Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.